# సాతిగాడులో గోపాలం

బి. ఏ; ప్యాసైన గోపాలం ఇంకా అవివాహితుడు! ఇదే గోపాలంతల్లి శేషమ్మని వేధించుకుతింటూన్న ఒకేఒక విషయం.

ఇరవైయ్యేళ్ళ గోపాలం ఇంకా పెళ్ళి చేసుకోకుండా వున్నాడు! పెద్దమనిషై ఒక సంవత్సర ప్రకాలికను అవలీలగా పూర్తి చేసుకున్న అమ్మాయినింట్లో వుంచుకున్న గోపాలం మేనమామ అప్పుడప్పుడు విచారంతో ప్రకటిస్తోన్న ఆశ్చర్యార్థకం.

"గోపాలం! ఇంకెప్పుడురా నీ వెడ్డింగు పార్టీ ఇచ్చేది మేము చూడు అప్పుడే పిల్లల తండ్రులం కావొస్తున్నాం"

అని సుభావంగా అంటూండడం గోపాలం ఫ్రెండ్సు కలవాటు.

వీళ్ళందరికి దాదాపు రోజూ సమాధానం చెప్పవలసిరావడం గోపాలానికి మాపెద్ద చిరాకుగా వుండేది అందులో గోపాలం తల్లి మరీను. అందరి దొకఎత్తైతే శేషమ్మగారి దొకఎత్తు. ఫ్రెండ్సు కేదో ఒకటి చెబుతూవచ్చినా, తల్లిని సమాధానపరచడం గోపాలానికి అసాధ్యంగా పరిణమించింది.

"ఎంతైనా తనకొడుకు తండ్రిలేని పిల్లాడు ఇంటికి పెద్దవాడు వంశాన్ని వుద్ధరించాల్సినవాడు. త్వరగా వాడికి ఆమూడుముళ్ళు వేసేస్తే తాను హాయిగా కృష్ణా-రామా అంటూ కాలం గడప వచ్చని శేషమ్మ అభిప్రాయం

ఎప్పుడూ అంటూనే వుండేది "నాయనా మా మయ్య తొందరపడుతున్నాడురా. పాపం ఆ అమ్మాయి వాడి గుండెమీద కుంపటై కూచుంది" అని.

'అమ్మ నీ కిదొపిచ్చి-వాళ్ళకోసం నన్ను బావిలో దూకమంటావేం? ఎవరి బాధ వాళ్ళకుండనేవుంది. ఇంతవరకూ ఓ వుద్యోగం లేదు బ్రతుకు దెరువులేదు ఏదోఓటి అయిన తర్వాతే పెళ్ళిచేసుకుంటాను ఇప్పుడేం తొందరొచ్చింది" విసుగుతో గోపాలం ప్రొటెస్టు చేసేవాడు.

ఇక మేనమామసంగతి అడగక్కరనే లేదు ఎంత త్వరగా ఆ గుదిబండని దించేసుకుంటే అంత మంచిదిరా బాబూ అన్నట్టుగా దానికోసం ఎదురు చూస్తున్నాడు కూతురు రజస్వల అయినప్పటినుండి వారానికొకసారైనా చెల్లెలింటికి రాకమానడు. ఆయన గోపాలాన్ని డైరెక్టుగా అడగక పోయినా చెల్లెలిద్వారా అడిగిస్తూనే వుండే వాడు ఇదే గోపాలానికి భరించరాని విషయమైంది.

ఒకసారి మేనమామని నిలేసి అడిగాడు: "ఏమిటీ అలా అమ్మని సంజాయిషీ అడగడం కంటె నన్నడగరాదా" అని - అల్లుణ్ని వున్నపాళంగా అడగడం మామకి భయం.

ఒకసారి ఎదురింటి పేరయ్యగారి కొడుకు పెళ్ళి కెళ్ళొచ్చిన శేషమ్మ ఆ రాత్రంతా వీకరువు పెట్టసాగింది కొడుకు పెళ్ళి గురించి.

"చూడు గోపీ- పేరయ్యగారి కొడుకు నీకంటె చిన్నవాడు. ఎంత బుద్ధిమంతుడురా. ఎంతో ముచ్చటనిపించింది వాడు పెళ్ళిచేసుకొంటూంటే ఎంత చదివితేమాత్రం ఏం నీకింకా బుద్ధి రాలేదబ్బాయి! ఇంతకీ నారాత" అంటూ తలపట్టు కొక్కుండి కొడుకు ప్రక్కనే

వాళ్ళ పెళ్ళిగురించి తల్లి చెపుతూంటే

## 'నయాగరా'

గోపాలానికికోపం రాసాగింది. కోపంతోనే "పేరయ్యగారి కొడుక్కేం, పుట్టుకతోనే డబ్బు తెచ్చుకున్నాడు. ఇంకా ఏడుతరాల దాకా కాలుమీద కాలేసుకుని కూచుని తిన్నా ఆ ధనరాసులు తరగవు. మనమూ వాళ్ళకి పోలికెక్కడ?" అని గోపాలం పూర్తిగా అనకముందే శేషమ్మ మళ్ళీ అందుకుంది అబ్బో ధనవంతులు - ధనవంతులట మనమేమన్నా కూటికి చస్తున్నామా! మీ నాన్నగారున్నప్పుడు వాళ్ళు మనముందెంతరా? ఆయన చివరిఘడియల్లో తగలేశాడు కాని మన పూర్వులంతా కోటికి పడగెత్తిన వాళ్ళు కాదుట్రా. అంతకైతే మీమామయ్య వుండనే వుండె ఆసరాకి. వాడుమాత్రం వుత్తి చేతులతో యిస్తాడా పిల్లని."

గోపాలం తానెంతచెప్పినా తల్లి కర్థం కాదని ఏమీమాట్లాడలేదు. ఈ పెద్దవాళ్ళతో వచ్చిన చిక్కే ఇంతన్నమాట అనుకున్నాడు 'ఎంతసేపటికి తాతలు నేతులు తాగిన రోజులగురించే ఆలోచిస్తారు 'వాడు సాయంచేస్తాడు, వీడు వెలగబెడ్తాడు' అనే గానీ ఇప్పుడున్న పరిస్థితుల్ని ఆలోచించరనుకుని, గోపాలం తల్లికేమీ బోధించడానికి ప్రయత్నించలేదు పైగా ఆమె వుపన్యాసధోరణి చూసి విసుగెత్తి లేచిపోయాడక్కడినుంచి.

ఆరోజురాత్రి శేషమ్మ అన్నం ముట్టలేదు రోజూ కొడుక్కి తానే వడ్డించేది. ఆనాడుమాత్రం కొడుకుభోజనానికిరాగానే లోగిలి ముందరుగుమీద ముడుచుకుని పడుకుంది. గోపాలానికి చెల్లెలే వడ్డించింది. ఆ నాటినుండి శేషమ్మ కొడుకుతో మాట్లాడడమే మానేసింది. గోపాలం తల్లిని మాట్లాడించడానికి ఎన్నోసార్లు ప్రయత్నించాడు. కాని ఆవిడమాత్రం తాను పట్టినపట్టు వదలేదు. రానురాను అసలు కూడా ఆమెతో మాట్లాడడం మానేశాడు రోజులు గడచిన కొద్దీ శేషమ్మ క్షీణించిపోసాగింది. తరుచుగా ముడుచుకుని పడుకోవడం అలవాటు చేసుకుంది గోపాలం ఒకసారి మంచంలో వున్న తల్లిని చూసాడు. చొప్పబెండులా అయింది తల్లిని చూస్తూన్న గోపాలం కళ్ళు అప్రయత్నంగా చెమ్మగిల్లాయి. పోవద్దనుకుంటూనే మంచం దగ్గర కెళ్ళాడు శేషమ్మ వులకలేదు, పలకలేదు అలా పైకి చూస్తూ పడుకొనివుంది. భయం భయంతోనే 'అమ్మా-' అన్నాడు శేషమ్మ కొడుకువైపు శూన్యంగా చూసింది అలాతల్లి చూసినప్పుడు అతనికేడుపు ముంచుకొచ్చింది తల్లివైపు ముఖం పెట్టినవాడల్లా, ముంచుకొస్తున్న దుఃఖాన్ని ఆమె గూడకుండాలని మరోవైపు తిప్పాడు ఎంత ప్రయత్నించినా ఎక్కిళ్ళాగలేదు.

శేషమ్మ మెల్లగా 'ఎందుకేడుస్తున్నావ్, నాయనా' అని అనగల్గింది

'అమ్మా, నే పెళ్ళి చేసుకుంటానమ్మా!' శేషమ్మ నమ్మకుచేయలేగు. ఆనందంతో కొడుకుని చూసుకొంగి

"ఈ వేసవిలో తప్పకుండా చేసుకుంటానమ్మా ఇదిగో నీచేతిలో చెయేసి చెపుతాను" అంటూ గోపాలం తల్లి చేయిని తన చేతిలోకి తీసుకున్నాడు

శేషమ్మకొడుకు తలనిమురుతూ "ఎంత మంచివాడివిరా బాబూ, ఈ పాపపుకళ్ళతో నీపెళ్ళి చూస్తాననుకోలేదురా" అన్నది

గోపాలం తల్లి చేతిలో చేయైతే వేశాడు గానీ పెళ్ళనగానే భయంభయంగానే అనుపడసాగాడు అతడెన్నడూ ఆలోచించనంత ఘాటుగా "పెళ్ళి"నిగురించి ఆలోచించడం మొదలెట్టాడు అతడికి 'పెళ్ళి'వ

# ★ సాలిగూడులో గోపాలం ★

గానే ఓహో పెళ్ళాం, పెళ్ళామవగానే తన అక్కయ్య కున్నంతమంది పిల్లలు—రోగాలు, వాళ్ళ పోషణ, చదువులు, తిండీ తిప్పలు—అన్నీ బుఱ్ఱలో మెదలసాగాయ్. ఇంకో అర్థగంట ఆవిషయం మీద ఆలోచిస్తే బుఱ్ఱ పాడైపోతుందనుకొని వెంటనే ఆపేశాడు. ఆలోచనల్ని, ఛీ, పెళ్ళి చేసుకోగూడదు. ఈ మురికి కొంపలో—ఈ బీదరికంలో పెళ్ళేమిటి పెళ్ళి! వెఱ్ఱి వెంగళప్పాయలా—ఛస్తే చేసుకోగూడదు" అనుకున్న గోపాలానికి తల్లి, మామయ్య, స్నేహితులు, చెల్లెళ్లూ అంతా జ్ఞాపకమొచ్చారు. కనీసం వాళ్లకోసమైనా చేసుకోక తప్పదని గోపాలానికి ఆలోచించినకొద్దీ తెలిసిరాసాగింది.

## 2

ఇప్పుడు గోపాలం వివాహితుడు.

తల్లి దృష్టిలో వంశోద్ధారకుడు.

ఇప్పుడు తనకూతురు గోపాలానికి భార్య. మేనమామ దృష్టిలో 'చాలా మంచివాడు' గోపాలం.

ఇప్పుడు గోపాలం పెళ్లిచేసుకున్నాడు.

ఎట్లాగైతేనేమి కొన్నిరోజులు బ్రహ్మచర్యాన్ని వెలగబెట్టినా చివరికి తమలో కలిశాడన్న సంతృప్తి వున్న ఫ్రెండ్స్కి శుభవార్త.

పెళ్ళైనాక చాలారోజులకు గోపాలానికి తాలూకాఫీసులో చిన్న గుమాస్తాగిరీ దొరికింది. ఇంత అల్పంగా కొడుక్కి వుద్యోగం దొరకడానికి కారణం కోడలు మంచిజాతకురాలు కాదని శేషమ్మ అభిప్రాయం. శేషమ్మకి కోడలిమీద సదరు అభిప్రాయం కుదరడానికి కారణం తమ్ముడు కొడుక్కిస్తానన్నంత డబ్బివ్వకపోవడం—కొడుక్కి ఉన్న ఊళ్లోనే వుద్యోగం దొరకడంవల్ల శేషమ్మకు కలగాల్సిన అవసరం కలగలేదు.


కలవరపడు స్త్రీలకు



"కుమారి" మాత్రలు మరువకండి. మీ ఆరోగ్యం రక్షించును. చింతఅనవసరం

వెల (సాదా) రు. 3/-

(స్పెషల్) రు. 5/-

(ఎక్స్ట్రా స్పెషల్) 8/-

పోస్టేజిప్యాకింగు ప్రత్యేకం

Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.

Stockists :—(1) Indo Medical Supplies, 3, Pauliappan St., G. T. Madras;
(2) L. M. Mukerji & Sons Ltd., 167, Dharamtola St., Cal—13.


శేషమ్మ తమ్ముడిమీద చిరుబురులాడుతూనే కోడల్ని తీసుకొచ్చింది. తమ్ముడిమీదికోపం అప్పుడప్పుడు కోడలుమీదకు మరలించేది శేషమ్మ. కోడలు కూడా తక్కువ తిన్నదికాకపోవడంవల్ల ఇద్దరిమధ్యన మాటి విరుపులూ, కీచుధ్వనులు పుట్టడం మొదలెట్టాయి.

మొదట్లో ఈ రగడలు గోపాలం చెవిలోకి పోయేవి కావు. గోపాలంకూడా అనుకునేవాడు అత్తాకోడళ్లు ఎంత అన్యోన్యంగా వుంటున్నారని. మొదటిరెండు సంవత్సరాలు భార్యతో సుఖంగానే కాలం గడిపాడు గోపాలం. మూడో సంవత్సరంప్రారంభంలో ప్రారంభమయ్యాయి భార్యామణి చిరుకోపాలు, పెదవి విరుపులు. అప్పుడు వినబడసాగాయి అతని చెవులకి అత్తాకోడళ్ల అలజడులు. అవి ఎట్లా బయటపడ్డాయంటే పెళ్ళాంమీదున్న నగల్ని తాకట్టుపెట్టి చెల్లెలి పెళ్ళి చేయడంతో. మామకికూడా కూతురు సొమ్ముల్ని తగలేశాడని గోపాలంమీద పట్టరానికోపం కల్గింది.

ఒకసారి భార్య, తల్లీ తనముందే పోట్లాడుకోసాగారు. గోపాలానికి కోపం ముంచుకొచ్చింది. వెంటనే తల్లిదగ్గరకువెళ్ళి 'అమ్మా వద్దంటూంటే పెళ్లెందుకుచేశావ్' అని అడిగాడు.

'ఇపుడేం ముంచుకుపోయింది!' అని శేషమ్మ ఏమీ జరగనట్లడిగింది.

"ఏమిటా ముంచుకుపోయింది! రోజూ మీకీచులాట! ఆఫీసులో ఆ యముడుగాడు కొరుక్కుతింటాడు. ఇంట్లో మీ గొడవ. ఇల్లా నన్ను నాల్గురోజులు బ్రతకనివ్వండే! దానికి బుద్ధిలేకున్నా పెద్దదానివైన నీకైనా ఓపికుండక్కర్లా" అని కొడుకంటుంటే శేషమ్మ బిత్తరపోయింది.

'నాకేం తప్పిందిరా! చిన్నా పెద్దా వుండక్కర్లా దానికి? ఎట్లా బడితే అట్లా అంటుంటే నన్ను! నీవు దాన్ని వెనకేసుకొస్తున్నావ్! ఎలాగైనా పెళ్ళాం పెళ్ళామేరా బాబూ" అంటూ రాగాలు మొదలెట్టింది శేషమ్మ. పక్కగదిలోనుండి భార్యకూడా ఏదో గొణగసాగింది. ఇదంతా చూస్తూంటే గోపాలానికేమీ తోచలేదు. ఎవరిది తప్పో నిర్ణయించలేకపోయాడు. అతనికి వెఱ్ఱెక్కినట్టయింది. 'ఈ కొంపలో ఒక్కక్షణంకూడా వుండ' నంటూ చరచర బయటికి వెళ్ళిపోయాడు.

గోపాలానికొచ్చే డెబ్భైరాళ్లు సరిపోవడం లేదు. ప్రతీ సంవత్సరం దొరికే ఇంక్రిమెంట్లకి, ఇంట్లో భార్య కడుపుతప్పకుండా సంవత్సరానికొక సంతానాన్ని కనడానికి సంబంధమెక్కడా పొసగలేదు. వాళ్ళ బారసాలలకి, వాళ్ళ పాలడబ్బాలకే సరిపోయేది అతను తెచ్చేజీతం. చేబదుళ్లు కొత్త అప్పులుగా మారుతుండేవి.

ఒకసారి గోపాలం ట్రెజరీ సెక్షన్లో పని చేస్తున్నప్పుడు కుటుంబావసరాల మూలాన లెక్క బాగా తక్కువ వచ్చింది. ఆ లెక్కని భర్తీ చేయకపోతే వుద్యోగం వూడడం ఖాయం. ఇంట్లో ఏదైనా అమ్మి పూర్తి చేద్దామన్నా పెళ్ళాంమీద మంగళసూత్రం గొలుసు తప్పా మరేమీ లేదు. దాన్ననవసరంగా ముట్టడం దేనికని తల్లి సలహామీద మామదగ్గరికెళ్లాడు. గోపాలం ఎన్నడూ ఎవరినీ యాచించి ఎరగడు. అదే మొదటిసారిగా మామమీద ఎంతో ఆశపెట్టుకుని అడిగాడు. అడగలేక అడిగాడు. అడగడగక అడిగినందుకు మామకూడా 'ప్రస్తుతం నాదగ్గర చిల్లిగవ్వా లేదు నాయనా' అని సున్నితంగా సాగనంపేడు. దాంతో ఇల్లాలిగళసీమని పసుపుకొమ్ము అలంకరించింది. తల్లి ఎప్పుడో పెళ్ళికిముందు 'మీ మామ అప్పుడప్పుడూ సరా పడుతాడురా' అని అన్నమాటలని అతను మనస్సులోనే పూర్తిచేసుకున్నాడు.

గోపాలం ఇప్పుడు ఒక మెషీన్. ఆఫీసు టైము అయిపోయిన తరవాతకూడా పనిచేస్తున్నాడు. పెద్దమ్మాయి పెళ్ళి, రెండవవాడి చదువు అతనెదురుకుంటున్న సమస్యలు. తన శరీరాన్ని ఆ ఆఫీసు కుర్చీకి, టేబులికి ఎంత అంటిపెట్టుకున్నా—కుటుంబావసరాలు గడవడమే కష్టంగా వుంది.

గోపాలం తన యౌవనాన్నంతా ఆఫీసు కర్పించాడు. ఫైళ్లే అతని పఠనగ్రంథాలు.

గోపాలం సాధించిన టార్గెటు అతని సంతానం. తన చుట్టూ తన పిల్లలంతా కూడినప్పుడు అచ్చం పిల్లలకోడిలాగ ఉంటాడు.

## 3

క్లార్కు గోపాలం ఇప్పుడు రిటైర్డు గోపాలం—

పెద్దమ్మాయికింకా పెళ్ళిచేయలేదని తల్లీ, భార్యలకోపం.

గోపాలం వట్టి నిష్ప్రయోజకుడు—

ముసలి మామగారి గట్టి నమ్మకం.

గోపాలం చేబదుళ్లకు పెట్టినపేరు—

ఫ్రెండ్సంతా ఏకగ్రీవంగా ప్యాసుచేసిన తీర్మానం. ★